క్లుప్తంగా

లాస్య నందిత కుటుంబానికి పరామర్శ



డిచ్‌పల్లి: సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పరామర్శించారు. వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని కేటీఆర్ హామీ ఇచ్చి మనోధైర్యంతో ఉండాలని సూచించారని బాజిరెడ్డి తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ



సిరికొండ: హైద్రాబాద్‌లో విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలలో సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. అబాకస్‌లో విద్యార్థులు సాధ్వి, శివాని, అనన్య, వేదిక్ మ్యాథ్స్‌లో యశ్వంత్, నవ్యశ్రీలు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం, అబాకస్‌లో కార్తీక, వేదిక్ మ్యాథ్స్‌లో వైష్విక ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. విశ్వం ఎడ్యుటెక్ మేనేజింగ్ డైరెక్టర్ రవికుమార్, ట్రస్మా రాష్ట్ర సలహాదారులు శేఖర్‌రావు విద్యార్థులకు సర్టిఫికెట్లను అందచేశారు. విశ్వం సీఈవో హరిచరణ్, మారుతి, వినాయక్, శివకుమార్, గంగారెడ్డి, పూజిత్ పాల్గొన్నారు.

నియామకం



ఇందల్వాయి: లంబాడి హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పీఎస్) జిల్లా యువజన అధ్యక్షుడిగా జీకే తండాకి చెందిన లావుడ్య మహిపాల్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు చౌహాన్ మోహన్ నాయక్ ఆదివారం ఆయనకు నియామక పత్రం అందించారు. గిరిజన యువకులను ఏకం చేసి హక్కుల సాధన కోసం పోరాడతామని మహిపాల్ నాయక్ తెలిపారు.

బాధిత కుటుంబానికి చేయూత

ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి గ్రామానికి చెందిన కైరంకొండ శేఖర్ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో బాధితుడిని ఆదివారం గ్రామానికి చెందిన రైసింగ్‌యూత్ సభ్యులు పరామర్శించి, రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఎస్సెస్సీ విద్యార్థులకు టాలెంట్ టెస్టు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కాకతీయ కళాశాలలో ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్సెస్సీ విద్యార్థులకు టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు భయం పోగొట్టేందుకు ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పరీక్షకు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. రిటైర్డు ఐటీఐ ప్రిన్సిపాల్ రాంమోహన్, ప్రిన్సిపాల్ ప్రసాద్ పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు



ఎడపల్లి: మండలంలోని జాన్కంపేట్‌లో ఉన్న లక్ష్మీనృసింహ స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.77,438 వచ్చినట్లు ఆలయ ఈవో వేణు ఆదివారం తెలిపారు. ఆలయ ఉత్సవాలో ఈ నెల 20 నుంచి ఆదివారం వరకు కొనసాగినట్లు పేర్కొన్నారు.

కాలువలో పూడికతీత పనులు ప్రారంభం

రుద్రూర్: కోటగిరి మండలం యాద్‌గార్‌పూర్ శివారులో కాలువ పూడికతీత పనులను ఆదివారం చేపట్టారు. కాలువలో పూడిక పేరుకుపోయి ఆయకట్టు చివరి ప్రాంతానికి సాగునీరు అందడం లేదని రైతులు మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఇచ్చిన హామీ మేరకు ఆదివారం పూడిక పనులు ప్రారంభించినట్లు స్థానిక నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కోటగిరి ఎంపీటీసీ కొట్టం మనోహర్, మాజీ జడ్పీటీసీ పుప్పాల శంకర్, నాయకులు వాహీద్ హుస్సేన్, దాదు, మున్వార్, కృష్ణ, మహేశ్ గౌడ్, మైతాబ్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.



నగరంలోని డంపింగ్‌యార్డులో ఏర్పాటు చేసిన బయో మైనింగ్ మిషనరీ

బయో మైనింగ్‌తో

చెత్త సమస్యకు చెక్

- నగరానికి చేరిన మిషనరీ
- మూడు యంత్రాలతో చెత్త రీసైక్లింగ్
- త్వరలో ప్రారంభం కానున్న పనులు

నగరంలోని డంపింగ్ యార్డులలో చెత్త కుప్పలు పేరుకుపోయి గుట్టలుగా దర్శనమిస్తున్నాయి. దీంతో పరిసరాల్లో దుర్వాసన వెదజల్లడంతోపాటు అధ్వానంగా మారుతున్నాయి. ఈక్రమంలో డంపింగ్ యార్డుల్లోని చెత్తను రీసైక్లింగ్ చేసి, వినియోగంలోకి తీసుకురావడానికి మున్సిపల్ యంత్రాంగం బయో మైనింగ్ మిషనరీలను ఇటీవల తీసుకువచ్చింది. దీంతో నగరంలో చెత్త డంపింగ్ రానున్న రోజుల్లో తగ్గనుంది.

నిజామాబాద్‌నాగారం: వామ్మో డంపింగ్ యార్డా.. ఆ వైపుకు వెళ్లాలంటే జనాలు జంకుతారు. ఎటు చూసినా గుట్టలు, గుట్టలుగా పేరుకుపోయిన చెత్త కుప్పలు దర్శనమివ్వడంతోపాటు, భరించలేని దుర్వాసన సైతం వెలువడుతుంది. దీంతో స్థానిక ప్రజలతోపాటు అటుగా వెళ్లేవారు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలన్నింటికీ త్వరలోనే పరిష్కారం లభించబోతోంది. డంపింగ్ యార్డుల్లోని చెత్తను బయో మైనింగ్ మిషనరీల ద్వారా పూర్తిగా మాయం చేయనున్నారు. పనులు ప్రారంభం నుంచి రెండు సంవత్సరాల్లో చెత్త లేకుండా చేస్తారు. ఇందులో భాగంగా మిషనరీలను ఇటీవల నగరానికి మున్సిపల్ అధికారులు తీసుకువచ్చారు. మార్చి మొదటివారంలో బయో మైనింగ్ మిషనరీలు ప్రారంభం కానున్నాయి.

జీరో డంపింగ్ స్థలాలే లక్ష్యంగా..

గత కొన్ని సంవత్సరాలుగా నగరంలోని 60 డివిజన్లలో చెత్తను మున్సిపల్ సిబ్బంది చెత్త వాహనా



చెత్తను తూకం వేసే వెయింగ్ బ్రిడ్జి

మున్సిపల్ రిపోర్ట్

లతో తీసుకెళ్లి నాగారంలో ఉన్న డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నారు. ప్రతినిత్యం 180 టన్నుల నుంచి 200 వరకు టన్నుల చెత్తను డంపింగ్ యార్డులకు తరలుతుంది. ఈ చెత్తతో ఎరువును తయారు చేయడానికి గతంలో యంత్రాలు ఉపయోగించినా మూణ్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోయింది. అయితే ప్రస్తుతం అధునాతన పద్ధతిలో స్వచ్ఛభారత్ మిషన్ 2.0లో భాగంగా పురపాలికల్లో జీరో డంపింగ్ స్థలాల సాధనే లక్ష్యంగా బయో మైనింగ్ విధానం అవలంభిస్తున్నారు. రూ. 3కోట్లు విలువ చేసే మూడు బయోమైనింగ్ మిషనరీలను ఇటీవలే డంపింగ్‌యార్డుకు తీసుకవచ్చారు. ఈమేరకు సీడీఎంఏ, మున్సిపాలిటీ, క్యూబ్ బయో ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందం చేసుకున్నాయి.

అంతా ఆన్‌లైన్‌లో..

ప్రభుత్వం డంపింగ్‌యార్డు కోసం సుమారు 51ఎకరాలు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే కేంద్ర ప్రభుత్వ నిధులతో నగరంలో నాగారంలో ఉన్న చెత్తను మాయం చేయడానికి ప్రత్యేకంగా కృషి చేస్తుంది. డంపింగ్‌యార్డులో ఉన్న చెత్తను ప్రతినిత్యం వేయింగ్ బ్రిడ్జి మీద తూకం వేసి ఎన్ని టన్నుల ఉపయోగిస్తున్నామో అంతా ఆన్‌లైన్ హైదరాబాద్‌లోని సీడీఎంఏ పరిశీలన చేస్తుంది. తద్వారా పనుల్లో వేగం కూడా పెరుగుతుంది.

బయోమైనింగ్ ఇలా..

- ప్రస్తుతం డంపింగ్‌యార్డులో 4లక్షల 50వేల టన్నుల చెత్త నిల్వ ఉంది.
- ప్రతినిత్యం 800టన్నుల నుంచి 1000 టన్నుల చెత్తను ఖాళీ చేయనున్నారు.
- మొదట డంపింగ్‌యార్డులో ఉన్న చెత్తను కదలించి ఆరబెట్టుతారు. తర్వాత చెత్తపై బయో కల్చర్‌తో స్ప్రే చేస్తారు.
- 30 నుంచి 40రోజుల వరకు చెత్తను అలాగే వదిలేస్తారు.
- అనంతరం జేసీబీల సహాయంతో మిషనరీలో చెత్తను ఫీడింగ్ చేస్తారు.
- ఇందులో నుంచి ఒక్కటి ఫీడింగ్ అయినా మెటీరియల్ ఆర్‌డీఎఫ్(రెఫ్యూజూడ్ డివైడ్ ఫ్యూవెల్–బయో ఇంధనం), రీసైక్లింగ్ మెటీరియల్‌గా వస్తుంది. అయితే ఈ ఇంధనాన్ని సిమెంట్ ఫ్యాక్టరీకి పంపిస్తారు.
- దీంతో రీసైక్లింగ్‌లో నుంచి ఐరన్, ప్లాస్టిక్, మెటల్ వస్తే ఆయా కంపెనీలకు తరలిస్తారు.
- ఇక రెండోది ఇంకో వైపునుంచి రాళ్లు, గాజు పెంకులు, ఇతర వస్తువులు వస్తాయి. దీనిని నగరంలో ఉన్న గుంతలను పూడ్చడానికి ఉపయోగిస్తారు.
- మూడోది బయో ఎర్త్(మట్టితో కూడిన కంపోస్టు) వస్తుంది. ఇది నగరంలోని సుందరీకరణ మొక్కలు, పార్కుల్లో ఉన్న మొక్కలు, పూల చెట్ల పెంపకానికి ఎరువుగా ఉపయోగిస్తారు.

రాబోయే చెత్తతో సమస్య ఉండదు

చెత్తతో నగరంలో సమస్య ఉండకుండ చేయడానికి ప్రభుత్వాలు ఎంతగానో కృషి చేస్తున్నాయి. అందులో భాగంగానే సీడీఎంఏ, మున్సిపాలిటీ క్యూబ్ బయో ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందం చేసుకున్నాం. రెండు సంవత్సరాల్లో నాగారంలోని డంపింగ్‌యార్డులో ఉన్న చెత్త ఉండదు. అటు తర్వాతా ప్రతినిత్యం వచ్చే చెత్తలో తడి, పొడి చెత్త ద్వారా ఎప్పటికప్పుడు చెత్తతో అవసరమైన ఎరువులు తయారు చేయించడం జరుగుతుంది. ప్రస్తుతం బయోమైనింగ్ ద్వారా వచ్చిన చెత్తలో సామగ్రి, ఎరువును ఉచితంగానే పంపించడం జరుగుతుంది.

– మంద మకరందు, మున్సిపల్ కమిషనర్

ఘనంగా ఎల్లమ్మ ఉత్సవాలు



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ తల్లి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహిళలు బోనాలను తీసి అమ్మవారికి సమర్పించారు. పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని పూజలు చేశారు.

వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవాలు



ఇందల్వాయి: చంద్రాయన్‌పల్లి గ్రామంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ వార్షిక ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో యజ్ఞం, స్వామివారి కల్యాణం, భజనలు నిర్వహించారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

నేడు అయ్యప్ప స్వామికి స్వర్ణ ఖడ్గం బహూకరణ

నిజామాబాద్ సిటీ: నగరంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి స్వర్ణఖడ్గ బహూకరణ జరగనుంది. ఉదయం 11.43 గంటలకు హంపీ విరుపాక్ష విద్యారణ్య భారతి స్వామి చేతుల మీదుగా అయ్యప్ప స్వామికి స్వర్ణఖడ్గం అలంకరణ జరగనుంది. కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే భూపతిరెడ్డి హాజరుకానున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, అన్నప్రసదం వితరణ జరుగుతుందని అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు భక్తవత్సలం కోరారు.

ఆధ్యాత్మికం..

లక్ష్మీనృసింహ స్వామి జాతర



జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్ ఆనందగిరి లక్ష్మీనృసింహ స్వామి జాతర ఆదివారం ఘనంగా కొనసాగాయి. ఈసందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. మాజీ సర్పంచ్ గంగు బాలయ్య, మాజీ ఎంపీపీ హరిత, దీకొండ శ్రీనివాస్, మద్దుల రమేష్, భాస్కర్, గణేష్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

భక్త మార్కండేయ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం



నిజామాబాద్ సిటీ: నగరంలోని కోటగల్లి మార్కండేయ మందిరంలో ఆదివారం భక్త మార్కండేయ విగ్రహ ప్రతిష్ఠపనోత్సవాలు హంపీ పీఠాధిపతి జగద్గురు విద్యారణ్య భారతి స్వామి ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆలయంలో వారు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. విద్యారణ్య భారతి స్వామి మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి ఆచరణీయమని పేర్కొన్నారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల కోసం అన్నప్రసాద వితరణ చేశారు. ఐదురోజులపాటు ఉత్సవాలు కొనసాగనున్నాయి. శతాధిక ప్రతిష్ఠాపనాచార్యులు చౌట్‌పల్లి గంగాప్రసాద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ట్రాన్స్‌కో అధికారులు రాపెల్లి రవీందర్, సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకటనర్సయ్య, పుల్లం హన్మాండ్లు, గుజ్జ రాజేశ్వరి, వెంకట్ నర్సయ్య, దాసరి గుండయ్య, విఠల్, బింగి మోహన్, దేవిదాస్, సిరిగాద ధర్మపురి, రాపెల్లి గురుచరణ్, వెంకటేష్, కిషోర్, సిలివేరి శంకర్, గంగాదాస్, బూస శ్రీనివాస్, సూర్యప్రకాష్, సత్యపాల్, జగన్, నాగభూషణం పాల్గొన్నారు.

ఘనంగా మెహర్ బాబా జయంతి



నిజామాబాద్ సిటీ: నగరంలోని ఎల్లమ్మగుట్ట మెహర్ బాబా సెంటర్‌లో ఆదివారం అవతార్ మెహర్ బాబా 130వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సెంటర్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, సెంటర్ సెక్రటరీ జనార్దన్, ప్రత్యేక అతిథి కౌశిక్, కాశీనాథ్ పవార్, మెహర్ అనంత్ , గౌతమ్, భార్గవ్ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న 1997-98 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ జెడ్పీహెచ్ఎస్‌లో 1997–98 ఎస్సెస్సీ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఆనాటి గురువులను కార్యక్రమానికి ఆహ్వానించి, సన్మానించారు. అలాగే విద్యార్థులు ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. గురువులు శంకరయ్య, బాగేందర్, గంగాధర్, రామారావు, శారద, విద్యార్థులు రుమాండ్ల శ్రీనివాస్, నర్సయ్య, రమేష్, గంగాప్రసాద్, మన్సుర్, సంతోష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పద్మశాలి సంఘం తర్ప నెంబర్ 14 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా దాసరి వెంకటేశ్, కార్యదర్శిగా గుండ నాగరాజ్, కోశాధికారిగా దాసరి వివేకానంద్, ఉపాధ్యక్షుడిగా కొక్కుల భాస్కర్, సహ కార్యదర్శిగా శేర్పల్లి బాబురావు, గౌరవ అధ్యక్షుడిగా భోగ సుదర్శన్ ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథులుగా సంఘ ప్రతినిధులు పుల్లం హన్మాండ్లు, భీమర్తి రవి పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న పద్మశాలి సంఘ ప్రతినిధులు

నేటి చిత్రం..



నగరంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జిపై పగిలిపోయిన పూలకుండీలు

పచ్చదనంపై పట్టింపేది?

నగరంలోని బస్టాండ్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిపై పచ్చదనం కోసం ఇరువైపులా ఫుట్‌పాత్‌లపై భారీ పూల కుండీలను మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు. కానీ వాటిని పట్టించుకోకపోవడంతో సగం పూలకుండీలు పగిలిపోగా, మరికొన్ని మొక్కలు లేక కనిపిస్తున్నాయి. అంతేకాకుండా కొన్ని పూలకుండీలను కొందరు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు స్పందించి ఫ్లైఓవర్ బ్రిడ్జి ఫుట్‌పాత్‌పై ఉన్న పూలకుండీలను సరిచేసి పచ్చదనం ఉండేలా చర్యలు తీసుకోవాలని నగర వాసులు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

నిరుద్యోగ సమస్యను పరిష్కరించడమే ధ్యేయం





కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్.. జాబ్‌మేళాకు హాజరైన యువతీయువకులు

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- నగరంలో జాబ్‌మేళా

నిజామాబాద్ రూరల్: నిరుద్యోగ సమస్యను పరిష్కరించడమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ వివరించారు. జిల్లా కేంద్రంలోని దుబ్బ అక్షరాధామ్ పాఠశాలలో ఆదివారం జెన్‌పాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువతకు బీఆర్ఎస్, కాంగ్రెస్ అధికారంలో నిరాశ మిగిలిందన్నారు. గత పదేళ్లగా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణాలో ఉద్యోగాలు కరువైనాయన్నారు. ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ఇది సువర్ణ అవకాశం అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా నిరుద్యోగ నిర్మూలన కోసం అనేక సెల్ఫ్ ఎంప్లాయ్ స్కీమ్స్ తీసుకువచ్చిందన్నారు. ఇందూర్‌లో రాబోయే రోజుల్లో నిరుద్యోగ యువత కోసం తనవంతుగా కేంద్రం ప్రభుత్వ పథకాల నుంచి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రైవేట్ ఐటీ కంపెనీలతో మాట్లాడి, త్వరలో మెగా జాబ్‌మేళా ఏర్పాటు చేస్తానని తెలిపారు. జాబ్‌మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. జెన్‌పాక్ట్ ప్రతినిధి వైష్ణవి, కార్పొరేటర్ పంచారెడ్డి ప్రవళిక శ్రీధర్, గడ్డం రాజు, బీజేపీ నాయకులు పంచరెడ్డిలింగం, నారాయణ యాదవ్, పవన్, ఆనంద్, రాజేందర్, భాస్కర్, రాకేష్, స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

తెయూలో 'స్వచ్ఛ క్యాంపస్'



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో ఆదివారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ), స్టూడెంట్ ఫర్ డెవలప్‌మెంట్ (ఎస్ఎఫ్‌డీ) ఆధ్వర్యంలో స్వచ్ఛ క్యాంపస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినీవిద్యార్థులు వర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో ప్లాస్టిక్‌ను, చెత్తను తొలగించి శుభ్రం చేశారు. సంఘ ప్రతినిధులు ప్రమోద్, హరినాథ్‌రెడ్డి, శివ, నాగరాజు, సాయి, అమృత్‌చారి, పావని, అనిల్, తరుణ్, హరికృష్ణ, సమీర్, మణి, అక్షయ్, సచిన్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,350	వెండి (కిలో)	74,700
22 క్యారెట్స్	59,340	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్స్‌డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	45	60
బెండకాయ	65	80	పచ్చిమిర్చి	40	70
జీరకాయ	60	80	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	70
వంకాయ	45	65	బీట్‌రూట్	25	50
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	60	80
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	60	80
పుదీనా	35	60	చిక్కుడుకాయ	35	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సుందరం మాస్టర్ (తెలుగు) – 11.15, 10.30 భ్రమయుగం (తెలుగు) – 1.50, 7.40 ఈగల్ (తెలుగు) – 4.40
స్క్రీన్-2	ఆర్టికల్ 370 (హిందీ) – 10.40, 4.30 ఊరుపేరు భైరవ కోన (తెలుగు) – 1.45, 10.30, హనుమాన్ (తెలుగు) – 7.30
స్క్రీన్-3	ఆర్టికల్ 370 (హిందీ) – 1.30, 10.30 హనుమాన్ (తెలుగు) – 4.35, సుందరం మాస్టర్ (తెలుగు) – 7.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆర్టికల్–370 (హిందీ) – 1.00, 7.10, 10.35, సుందరం మాస్టర్ (తెలుగు) – 4.25
స్క్రీన్-2	సిద్ధార్థరాయ్ (తెలుగు) – 1.30, భ్రమయుగం (తెలుగు) 4.40, 10.40, ఊరి పేరు భైరవకోన (తెలుగు)–7.40
స్క్రీన్-3	క్రాక్ జీతేగా తో జీయేగా (హిందీ) – 10.05, 6.35, 9.55, తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతి – 1.25, ఊరి పేరు భైరవకోన (తెలుగు) 3.35
స్క్రీన్-4	ముఖ్యగమనిక (తెలుగు) – 1.05, మస్తు షేడ్స్ ఉన్నయ్‌రా 3.50, హనుమాన్ (తెలుగు) – 6.50, సుందరం మాస్టర్ (తెలుగు) 10.10
దేవి	హనుమాన్ (తెలుగు)
నటరాజ్	క్రాక్ జీతేగా తో జీయేగా (హిందీ)
లలితామహల్	భ్రమయుగం (తెలుగు)
విజయ్	ఊరు పేరు భైరవకోన (తెలుగు)